# మాలవెంకికి...

రచన : :: వనమాలి



మాలచ్చిమీ తల్లీ నేనేం పాపం చేశానని సిన్ను సూడకూడదు? జేమ్మల్లే సిన్ను సూడాలాని మాల సూపకూడదు సరిగందా గుడికాడ కేనా బోకూడదూ? సుందరమ్మా! ఇలాగని నువ్వు సెప్పావా యీ జేమ్మల్ల కాపడి లేకపోతే యివన్నీ అల్లపన్నాగాలా? సెప్పమ్మా! ఇమ్మ్యాల యెండికవసంలో సిన్ను సూడందే యింటికి పోను. నిజంగా నువ్వు రాసియ్యొద్దంటే యీడ్నే సత్తా! నన్ను కన్నా తల్లే నన్నుస్రంటంటే యిక నే నెందుకు బతకాలా? అంటూ త్రిపురసుందరి ఆలయమున కెదురుగా కొంచెము దూరములో కూచుని యేడుస్తోంది వెంకి.

అది విజయదశ వారము. అంత క్రితం రోజున మహిషాసుర మర్దనిగా వుగ్రరూపాన్ని చూపిన దేవి వెండి కవచంలో మలమల మెరుస్తూ మూర్తీభవించిన శాంతమోయన భక్త జన హృదయా హ్లాదినిగానుండెను. అగ్రజాతి స్త్రీలు ముఖ్యముగా వైశ్య స్త్రీలు రకరకముల పట్టు చీరలను, విలువలేని యాభరణములను ధరించి ఫలపుష్పాదికముల వెండి పళ్లెరములలో నిడు కొని తండోపతండములుగా దేవి యాలయము నకు బోవుచుండిరి.

దేవి దర్శనమందరికీ సులభముగా నగుటకై బాలభటులు జనులను జట్లుజట్లుగాలోనికి పంపు చుండిరి. బయట నున్న వారు లోనివారు తిరిగి వచ్చువఱకును లోకాభిరామాయణములో కాల క్షేపము చేయుచుండిరి. నగలు జాగ్రత్తయని పెద్దలు పిన్నలను హెచ్చరించుచుండిరి. కొంత మంది భక్తులు పాటలు పాడుచుండిరి. కాలక్షేప మునకై వచ్చిన విద్యార్థులు దేవికి ఫలదక్షిణ లిచ్చి నమస్కరించే వారి పిచ్చిని చూచి నవ్వు చుండిరి! త్రిపురసుందర్ని చూడాలని బలమైన కోరిక వున్నా, గుడి ద్వారం వద్దకైనా పోవ డానికి ధైర్యం చాలక, అలంకృతమైన దేవి

## త్రిపురసుందరి సాక్షాత్కరించింది

రూపాన్ని వూహించుకుంటూ, ఆలయము వంక ఆపోనని దృష్టులను నిగిడ్చే వెంకి నా సందట్లో యెవరూ చూడలేదు.

రాత్రి యేడుగంటలైంది. భక్తుల రాక మరీ యెక్కువైంది. వెంకి హఠాత్తుగా లేచి నిల్చుని నాలుగడుగులు ముందుకు వేసింది. కాని కాలింక ముందుకు పోలేదు. 5 గంటల వేళ గుడి గుమ్మం దగ్గిర పూజారి అన్నమాటలు జ్ఞాపకమొచ్చాయి. "అం........ట....రా....ని.... జా....తి" గొణుక్కుంది వెంకి. ఒక్క నిమషమూరుకుంది. ఏం నిశ్చయించుకుందో గబగబా నడిచి సింహద్వారాన్ని చేరుకుంది.

ఎవరదీ? మాట్లాడవేం? ఎలాచూస్తుందో చూడు! అయ్యో! అయ్యో! కొంపమునిగిపోయింది! మాల వెంకి! ఏం పొయ్యేకాలమే యిలావస్తున్నావూ? కళ్లు కనపట్టం లేట్టే ముందే ముందోను? కలికాలం! లేకపోతే మాల దిలా నిర్భయంగా రావడమే! గాంధీ పుట్టి పండంటి దేశాన్ని పాడుజేశాడు! తా చెడ్డ కోతి వనమల్లా చెరిచిందిట! తను మాల పిల్లల్ని పెంచి, మాలపల్లెల్లో తిరగటం చాలక అందర్నీ కుల భ్రష్టుల్ని కమ్మని బోధిస్తాడు! ఈ విధంగా వాగ్వర్షం కురుస్తోంది. క్రమంగా జనమంతా అక్కడ పోగుపడ్డారు. దాన్నెవరూ ముట్టుకోకూడదు కదూ! అంచేత దూరంగా నుంచునే మాట్లాడుతున్నారు. వెంకి మాత్రం తదేకంగా దేవిని ధ్యానిస్తూ స్థాణువులా నుంచుని పోయింది.

ఇంతలో అచ్చటికి వచ్చిన కమల ఈ దృశ్యాన్ని చూచి ఆశ్చర్యపడింది. ఒక్క వుదుటున పోయి వెంకిని యింటికి తీసుకు పోదామనుకుంది. కాని జనాన్ని తప్పించుకు పోవడం సాధ్యం కాలేదు. ఆ ప్రక్కనే వున్న అరుగెక్కి నుంచుని అక్కడి వార్ని సంబోధించింది. మీరెచ్చట నున్నారో, యే ప్రయోజనానికి వచ్చారో పూర్తిగా మరచి పోతున్నారు. మీ కఠోర సంభాషణలకు గురియైన యీవెంకి మీ సోదరి యనికూడా మీరుమరచి పోతున్నారు. మన ఏకైక జనకుడు సర్వేశ్వరుడు! అట్టి యెడ మనకీ వేదములేల? వీనివలన మనము పరులకు బానిసలమగుటే కాక పరమేశ్వరునికినీ దూరమగుచున్నాము. మానవునికి ప్రధానమైనవి నీతి, జ్ఞానము, ధర్మదృష్టి, దైవచింత కాని జాతి కాదు. శ్రీరామ చంద్రుని వీర గాథను లోకమున కందించిన మునిపుంగవు డెవరు? పతివ్రతా శిరోమణి అరుంధతి ఎవరు? హిందూమత సూత్రములు విశ్వప్రేమను బోధించుచున్నవే! అట్టి యెడ యీ మీ సంకుచిత దృష్టికేమి కారణము? భగవద్గీతలో యెచ్చటనైనా అంటరాని తనమున్నట్లు చెప్పబడినదా? చండాలత్వము లేదని కాశీవిశ్వనాథుడు శ్రీ శంకరాచార్యునికి బోధింపలేదా?

విజయలక్ష్మి పండిట్ ప్రభృతు లమెరికాకు పోవుటయు మీ రెరుగరా? మిత్రరాజ్య సమితిలో చేసిన విజయలక్ష్మి వీరగర్జనలు మీరు వినలేదా? ఆఫ్రికాలోని యే పద్ధతిని మనము గర్హించుచున్నామో, యే పద్ధతి మానవ నాగరికతకే వ్యతిరేకమని మన నాయకులు ఘోషించుచున్నారో, దానినే మన సోదరుల

మొడ ప్రయోగించిన మనలను ప్రపంచక మేము నును ? పరమేశ్వరుడు హర్షించునా ? యోచింపుడు !....”

ఇంతలో అమ్మా! అమ్మా! అంటూ సాష్టాంగంగా పడుకొంది వెంకి. ఇంత సక్కనమ్మకే అంతమాత్తు! నాలుగు సేతులూ నల్లటి రూపూ, కళ్లల్లో వుండాది సిరి మా అమ్మకి! ఆపద్దావమ్మా అంతేసాలు! అంటూ యింటి ముఖం పట్టింది వెంకి!

ఇప్పుడైనా ఆత్మ ప్రధానంగాని కులంప్రధానం కాదని ఒప్పుకుంటారా? బాహ్యనేత్రములతో దేవి విగ్రహాన్ని చూచారంతాను! దేవి దివ్య రూపన్ని వెంకి తన మనో నేత్రంతో చూచింది ధన్య జీవి! కమల అరుగు దిగింది. అచ్చటి వారొకరి ముఖాలొకరు చూచుకొని యెవరం తట వారు దారి తీశారు కమల మాట లెంత మంది హృదయాల్ని కదిల్చేనో మీరు చెప్ప గలరా ???

★


# ఆంధ్ర మహిళా సభ

మైలాపూరు : : మద్రాసు.

మహిళాభ్యున్నతి పరమాశయముగా గల ఆదర్శ సంస్థ

| | |
|---|---|
| మహిళా విద్యాలయము : | తెలుగు 'విద్వాన్, హిందీ, బెనారెస్ మెట్రిక్, ఇంటర్మీడియేట్ పరీక్షలకు శిక్షణ తరగతులు, వయోజన విద్యా కార్యక్రమము. |
| కళాశాఖ : | సంగీతము (గాత్ర వాద్యములు), భరతనాట్యము, చిత్రలేఖనము. |
| రాజ్యలక్ష్మి పారిశ్రామిక విద్యాలయము : | చేతికాగితపు పరిశ్రమ, కుట్టు, లేసు పని, ఇతర గృహ పరిశ్రమలు. |
| మతవిషయికము : | హైందవ మత ధర్మ ప్రచారము. |
| క్రీడా వినోదములు : (క్లబ్బు శాఖ) | విద్యార్థినులకు, సభ్యులకు ఇన్‌డోరు, అవుట్ డోరు ఆటలకు ఏర్పాట్లు. సభ్యాంధ్ర స్నేహ సమావేశాలకు కేంద్రము. |

విద్యార్థినులకు మల్లమదేవి మహిళా మందిరములో హాస్టలు సౌకర్యములు చేయబడినవి.